పల్లె వాతావరణం కనువిందు చేసే గ్రామాలను గుర్తించండి




- గిరిజన గ్రామాల్లో రాత్రి బస అనుకూలకంగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి
- వీడియో కాన్ఫరెన్సులో రాష్ట్ర పర్యాటక ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్

3

వాస్తవాలు పలుకు DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 24-05-2026



# ఓవర్ బర్డన్ తరలింపులో భారీ అక్రమాలు


FIGHT FOR BETTER SOCIETY

సింగరేణి రామగుండం-2 ఏరియా పరిధిలోని ఓసీపీ-3లో అధికారుల కళ్ల ముందే భారీ అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని టెండర్ నిబంధనల ప్రకారం ఓసీపీ-3 నుండి తవ్వకపు మట్టిని 4.5 కి.మీ దూరంలోని ఎక్స్టర్నల్ డంప్ యార్డుకు తరలించాలని ఉన్నప్పటికీ గుత్తేదారు ఆర్వీఆర్ సంస్థ కేవలం 400 మీటర్ల దూరంలో ఉన్న ఇంటర్నల్ డంప్ యార్డులోనే భారీగా మట్టిని డంప్ చేస్తూ కోట్ల రూపాయల లాభం పొందుతూ యాజమాన్యాన్ని ఆర్థికంగా నష్టపరుస్తుందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ సింగరేణి సి&ఎండి కి మరియు చీఫ్ విజిలెన్స్ అధికారికి & ఆర్జీ - 2 జనరల్ మేనేజర్ ను కోరినట్లు పేర్కొన్నారు.

- సింగరేణి సంస్థను ఆర్థికంగా నష్ట పరుస్తున్న ఆర్వీఆర్ కాంట్రాక్ట్ సంస్థ
- అర్వీఅర్ సంస్థ చేస్తున్న కుంభకోణం పై విజిలెన్స్ విచారణ చేసి బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని సింగరేణి సి&ఎండి ని కోరిన మద్దెల దినేష్

2

డిడి9వార్త / రామగుండం మే 24:

## లక్ష్యాల సాధనే ధ్యేయంగా మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు



- జీడీకే సిఎస్‌పీ, ఏరియా వర్క్‌షాప్, ఆర్‌సీఓఏ క్లబ్‌లో సమీక్ష
- బొగ్గు ఉత్పత్తి, రవాణా, మార్కెట్ సవాళ్లపై చర్చ

4

## హోంగార్డు ఆకస్మిక మరణం పోలీస్ శాఖకు తీరని లోటు



- పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి
- హోం గార్డ్ బి. శ్రీనివాస్‌కు పోలీస్ శాఖ ఘన నివాళి
- కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత

4





## చేరుకూరు–ధర్మవరం రహదారి నిర్మాణం చేపట్టాలి

# సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**వాజేడు మే 23 (డిడి9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలం చేరుకూరు నుండి ధర్మవరం వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే నిర్మించాలని, అటవీశాఖ అడ్డంకులను తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేరుకూరు–ధర్మవరం రహదారి పూర్తిగా గుంతలమయమై ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకంగా మారిందన్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా స్పందన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వం రోడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చినప్పటికీ అటవీశాఖ అభ్యంతరాలు తెలపడంతో పనులు నిలిచిపోయాయని ఆరోపించారు.ఇసుక లారీల రాకపోకల వల్ల రహదారి పూర్తిగా ధ్వంసమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరుకైన రహదారి, పక్కకు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, గుంతల కారణంగా అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. గ్రామాల మధ్య అటవీ భూములు ఉండటం వల్ల చిన్నచిన్న అభివృద్ధి పనులకు కూడా అటవీశాఖ ఆటంకాలు కల్పిస్తోందని, ప్రజా అవసరాల కోసం రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇవ్వకపోవడం సరైంది కాదన్నారు. ప్రజల అవసరాల కంటే ప్రభుత్వానికి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం అటవీశాఖ అధికారులతో చర్చించి రోడ్డు నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గార సదక్రిన్, గౌరారపు చంద్రశేఖర్, బలుసుపాటి నరేష్, మహేందర్, అల్లి సాయిబాబు పాల్గొన్నారు.



## ఇండ్లు, జనాభా గణన పకడ్బందీగా నిర్వహించాలి

- **డిజిటల్ నమోదులో తప్పులు లేకుండా చూడాలి**
- **వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు**

**ములుగు, డీ డీ 9 వార్త :**

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇండ్లు, జనాభా గణన పకడ్బందీగా నిర్వహించాలని వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధాన శిక్షకులు ఎల్ల మధుసూదన్ హాజరైన ఈ సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ, ఇనుమరేటర్లు ఆన్లైన్ నమోదులో తప్పులు దొరలకుండా చూడాలని ఆయన తెలిపారు. నమోదు ప్రక్రియలు అన్ని వివరాలు కచ్చితంగా తెలుసుకుని ఆన్లైన్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ నాగరాజు, కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ రమేష్, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం-2 ఏరియాలోని ఓసీపీ-3లో

# ఓవర్ బర్డన్ తరలింపులో భారీ అక్రమాలు

- **సింగరేణి సంస్థను ఆర్థికంగా నష్ట పరుస్తున్న ఆర్వీఆర్ కాంట్రాక్ట్ సంస్థ.**
- **అర్వీఅర్ సంస్థ చేస్తున్న కుంభకోణం పై విజిలెన్స్ విచారణ చేసి బ్లాక్‌లిస్ట్ లో పెట్టాలని సింగరేణి సి&ఎండి ని కోరిన మద్దెల దినేష్.**




**డిడి9వార్త / రామగుండం మే 24:**

సింగరేణి రామగుండం2 ఏరియా పరిధిలోని ఓసీపీ3లో అధికారుల కళ్ల ముందే భారీ అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని టెండర్ నిబంధనల ప్రకారం ఓసీపీ3 నుండి తవ్వకపు మట్టిని 4.5 కి.మీ దూరంలోని ఎక్స్టర్నల్ డంప్‌యార్డుకు తరలించాలని ఉన్నప్పటికీ గుత్తేదారు ఆర్వీఆర్ సంస్థ కేవలం 400 మీటర్ల దూరంలో ఉన్న ఇంటర్నల్ డంప్‌యార్డులోనే భారీగా మట్టిని డంప్ చేస్తూ కోట్ల రూపాయల లాభం పొందుతూ యాజమాన్యన్ని ఆర్థికంగా నష్టపరుస్తుందని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ సింగరేణి సి&ఎండి కి మరియు చీఫ్ విజిలెన్స్ అధికారికి & అర్జీ 2 జనరల్ మేనేజర్ ను కోరినట్లు పేర్కొన్నారు. ఓసీపీ3లో మూడేళ్ల కాలపరిమితో 807 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు టెండర్ ఇవ్వబడిందని, రెండేళ్లు పూర్తయినా

టెండర్ గైడ్ లైన్ మరియు వర్క్ ఆర్డర్ ప్రకారం ఆర్ వి ఆర్,కాంట్రాక్ట్ సంస్థ పనిచేయడం లేదని ఆరోపించారు.కేవలం రెండేళ్లులో యాభై శాతం క్యూబిక్ మీటర్ల మట్టిని మాత్రమే

ఎక్స్టర్నల్ డంప్‌యార్డ్ కు తరలించి రికార్డులో నమోదు చేసారని అన్నారు.మిగిలిన క్యూబిక్ మీటర్ల మట్టిని 75% ఇంటర్నల్ గా దూరంలోనే లీడ్ లో డంప్ చేసినట్లు సమాచారం, వర్క్ ఆర్డర్ ప్రకారం అధికారులు కాంట్రాక్ట్ సంస్థతో కుమ్మకై ఏలాంటి పెనాల్టీలు కూడా వేయడం లేదు అని, ప్రతి నెల బిల్లులు కూడా అనేక అ వ క త వ క లు , అక్రమాలు జరుగుతున్నాయని వాటి పై కూడా పూర్తిగా సమగ్ర విచారణ చ ర్పా ట్టా ల ని డిమాండ్ చేసారు.

అదే విధంగా ఈ కుంబకోణానికి సంబంధితఅధికారుల సహకారం అన్నిరకులుగా ఉన్నట్లు అనుమానం బలంగా ఉందని అలాగే రామగుండం రిజియాన్లోని ఓసిపీ లకు అనుగుణంగా ఉన్న ఓబీ కంపెనీలలో ప్రధాన అధికార్లతోపాటు అధికారులు లాలూచిపడుతూ సింగరేణికి వచ్చే అధాయాన్ని గండికోడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. కావున దీని వల్ల గుత్తేదారుకు కోట్ల రూపాయల లాభం జరుగుతుండగా, సింగరేణి సంస్థకు కోట్లాది రూపాయలు ఆర్థిక నష్టం వాటిల్లుతోందని,కావున, తమరు తక్షణమే స్పందించి ఈ అక్రమాలపై ఉన్నతస్థాయి విచారణ జరిపించి,బాధ్యులైన అధికారులు, గుత్తేదారుపై కఠిన చర్యలు తీసుకొని,ఆర్వీఆర్ కాంట్రాక్ట్ సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేసారు.ముఖ్యంగా సింగరేణిలో ఇప్పటివరకు ఓబీ గుత్తేదార్లు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టారు. ఓబీపనుల్లో సాంకేతిక సమస్యలను అనుకూలంగా మలచుకొని అక్రమాలకు పాల్పడ్డారు. సకాలంలో పనులు పూర్తి చేయకపోయినా అంతర్గతంగా మేనేజ్ చేస్తూవస్తున్నారు. టెండరులో ఉన్న లీడ్ కు క్షేత్రస్థాయిలో రవాణా చేసే దూరానికి పొంతనలేకుండా పనులు చేపడుతున్నారు. దీని వల్ల గుత్తేదారు కంపెనీలకు రూ.కోట్ల ఆదాయం సమకూరుతుంది.


FIGHT FOR BETTER SOCIETY

గతంలో ఇలాంటివి అనేక సంఘటనలు వెలుగు చూసినా చర్యలు తీసుకున్నది చాలా తక్కువే. భవిష్యత్తులో ఇలాంటి వాటికి అవకాశం లేకుండా హెచ్చరిక కోసమైన ఆర్ వి ఆర్,కాంట్రాక్ట్ సంస్థను సింగరేణి యాజమాన్యం బ్లాక్ లిస్ట్ లో పెట్టె నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ దినేష్ చేసారు.ఇట్టి కుంభకోణం విజిలెన్స్ విచారణ చేయాలని, అలాగే కొంతమంది సింగరేణి అధికారులు నిర్లక్ష్యం చేస్తే అర్వీఅర్ గుత్తేదార్ పై హై కోర్ట్ ను ఆశ్రయిస్తామని దినేష్ హెచ్చరించారు.



# మానవత్వాన్ని చాటుకున్న పోలీస్ ఆఫీసర్

**డీ డీ 9, ములుగు :**

హరిద్వార్ లోని చముండి దేవి దర్శనం పోలీస్ సీనియర్ ఆఫీసర్ బోనాల కిషన్ పటేల్ కుటుంబ సమేతంగా చేసుకొని, తిరిగి వస్తుండగా, దాహంతో వానరం (కోతి) దగ్గరికి రాగా, పోలీస్ సీనియర్ ఆఫీసర్, బోనాల కిషన్ పటేల్ బాటిల్ తో వాటర్ తాగించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న భక్తులు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి, వారి కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నాను.



# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన

**భద్రాచలం, మే 23 డిడి9 వార్త**

భద్రాచలంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి వారికి శనివారం ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ తులసి అర్చన నిర్వహించారు.

ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన అర్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

# సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులకు భద్రాచలం నుండి బస్సు సౌకర్యం

- భద్రాచలం డిపో మేనేజర్ జంగయ్య

**భద్రాచలం, మే 23 డిడి9 వార్త**

భూపాలపల్లి జిల్లాలో జరిగే సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులకు భద్రాచలం డిపో నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ పి జంగయ్య శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు (డీలక్స్ ) ఈనెల 27న అనగా బుధవారం రాత్రి 10 గంటలకు భద్రాచలం బస్టాండు నుంచి బయలుదేరి గురువారం ఉదయం పుష్కర స్నానం అనంతరం బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు భద్రాచలం చేరుకుంటుందన్నారు. ఈ బస్సు కు టికెట్ ధర పెద్దలకు 1000/ రూపాయలు పిల్లలకు 600/ రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. కావున సరస్వతి అంత్య పుష్కరాలకు వెళ్లే ప్రయాణికులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9553990399, 9390612253 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన అన్నారు.



# నేటి విద్యార్థులే రేపటి భావి భారత నిర్మాతలు: షాదిక్ అహ్మద్

**భద్రాచలం, మే 23 డిడి9 వార్త**

నేటి విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలతో ఎదిగినప్పుడే భవిష్యత్ తరాలకు బలమైన పునాదులు పడతాయని జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు షాదిక్ అహ్మద్ పేర్కొన్నారు. జమాతే ఇస్లామీ హింద్ భద్రాచలం, సారపాక శాఖలు మరియు ఎస్ఐఓ ఆధ్వర్యంలో భద్రాచలం జామా మసీదులో నిర్వహించిన మూడు రోజుల ఉచిత రెసిడెన్షియల్ సమ్మర్ క్యాంపు బుధవారంతో విజయవంతంగా ముగిసింది.



**చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**

ఈ సందర్భంగా షాదిక్ అహ్మద్ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు గంజాయి, మద్యం వంటి మాదక ద్రవ్యాలకు, స్మార్ట్‌ఫోన్ల దుర్వినియోగానికి బానిస కాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు.

**నిర్దేశంతో ముందుకు సాగాలి**

జిల్లా అధ్యక్షులు తజుద్దీన్ ప్రసంగిస్తూ.. మానవ జీవితానికి ధార్మిక విలువలు అత్యంత ముఖ్యమని, ఖురాన్ మరియు ప్రవక్త ముహమ్మద్ (స) బోధనలు జీవితాన్ని సన్మార్గంలో ఉంచుతాయని చెప్పారు. విద్యార్థులు చదువు విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, స్పష్టమైన లక్ష్యంతో భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు భద్రాచలం, బూర్గంపహాడ్, చర్ల మరియు సారపాక పరిసర ప్రాంతాల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమ నిర్వహణలో భద్రాచలం పట్టణ ప్రముఖులు ఆర్థిక సహకారాన్ని, వివిధ మసీదు కమిటీలు సంపూర్ణ సహకారాన్ని అందించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షాదిక్ అహ్మద్, జిల్లా అధ్యక్షులు తజుద్దీన్, షరీఫ్, భద్రాచలం అమీరే ముఖామి మునాఫ్, సారపాక అమీరే ముఖామి జహీర్, ఎస్ఐఓ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, జమాత్ కార్యకర్తలు, పట్టణ ఎస్ఐఓ శాఖ ప్రతినిధి అసదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలి

- భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి. శివ నాయక్

**భద్రాచలం, మే 23 డిడి9 వార్త**

యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని. డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టాలని, లక్ష్యం నిర్దేశించుకొని చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి. శివ నాయక్ అన్నారు. శనివారం జాతీయ యూత్ డే సందర్భంగా దక్షిత డీ అడిక్షన్ సెంటర్‌లో మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న శివ నాయక్ మాట్లాడుతూ వివిధ చట్టాల కోసం అవగాహన కల్పిస్తూ, విద్యార్థి దశనుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ ఒక్కరు చట్టాలు తెలుసుకోని బాధ్యత కలిగిన పౌరులుగా ఉండాలన్నారు. యువత డ్రగ్స్ విష వలయంలో చిక్కుకొని భవిష్యత్ అంధకారం చేసుకోరాదని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని కలిగి చదువులో ముందంజ వేయాలని నేటి యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని, ఉచిత న్యాయ సహాయం అందించడమే లీగల్ సర్వీసెస్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు పేరాల వెంకటేశ్వర్లు, పడిసిరి శ్రీనివాస రావు, పామరాజు తిరుమలరావు, పట్టణ యస్. ఐ. శ్యామ్ ప్రసాద్, దక్షిత డ్రగ్స్ డీ అడిక్షన్ సెంటర్ శ్రీకాంత్, ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకురాలు సరోజినీ పాల్గొన్నారు.





## పల్లె వాతావరణం కనువిందు చేసే

# గ్రామాలను గుర్తించండి

- గిరిజన గ్రామాల్లో రాత్రి బస అనుకూలంగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి
- వీడియో కాన్ఫరెన్సులో రాష్ట్ర పర్యాటక ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్



**భద్రాచలం, మే 23 డిడి9 వార్త**

పర్యాటకశాఖ తరపున గిరిజన గ్రామాలలో పర్యాటకులు ఎక్కువ శాతం పర్యటన చేసే గ్రామాలు పూర్తిస్థాయి పల్లె వాతావరణం కనువిందు కలిగేలా ఉండే గిరిజన గ్రామాలు, రాత్రి బస చేసే విధంగా ఉండే గ్రామాలు గుర్తించి పర్యాటక అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర పర్యాటక ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం హైదరాబాదులోని పర్యాటక శాఖ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, ఐటీడీఏ పీవోలతో ధర్తీ జుగా కింద గిరిజన ప్రాంతాలలో హోమ్ స్టేల అభివృద్ధి క్రింద ప్రాజెక్టు అమలు, పర్యవేక్షణ కోసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈవీడియో కాన్ఫరెన్స్ లో గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ , అడిషనల్ సెక్రటరీ సర్వేశ్వర్ రెడ్డి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్ మాట్లాడుతూ

పల్లె వాతావరణం ఉట్టిపడేలా ఉండే గ్రామాల్లో రాత్రి బస చేయడానికి అనుకూలం ఉండేవి, ముఖ్యంగా గ్రామాల్లో వాటర్‌ఫాల్స్, దేవాలయాలు, గిరిజన సంస్కృతి, గిరిజనులు తయారు చేసే వివిధ ఉత్పత్తులు ఉండేలా గ్రామాలను గుర్తించాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ఈనెల 28 వరకు పర్యాటక శాఖకు పంపించాలని అధికారులకు ఆదేశించారు. కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉందని, భక్తులతో పాటు పర్యాటకులు ప్రతిరోజు అధికంగా దేవస్థానం దర్శనంనకు వస్తూ ఉంటారని, అలాగే గిరిజన గ్రామాలలో పర్యాటక స్థలాలను గుర్తించడానికి త్వరలో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పర్యాటక స్థలాలు మారుమూల ప్రాంతాలలోని బెండలపాడు, కిన్నెరసాని, గోగులపూడి, బొజ్జిగుప్ప గ్రామాల గురించి అధికారుల సూచనల ద్వారా ప్రతిపాదనలు తయారుచేసి సమర్పిస్తామని ఐటిడిఏ పిఓ బి రాహుల్ సెక్రెటరీ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాల సాధనే ధ్యేయంగా మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు

- **జీడీకే సిఎస్‌పీ, ఏరియా వర్క్‌షాప్, ఆర్‌సీఓఏ క్లబ్‌లో సమీక్ష**
- **బొగ్గు ఉత్పత్తి, రవాణా, మార్కెట్ సవాళ్లపై చర్చ**



**పెద్దపల్లి బ్యూరో, మే 23 (డీడీ9 వార్త):**

సింగరేణి సంస్థ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్యాచరణను మరింత వేగవంతం చేసే దిశగా ఆర్జీ1 ఏరియాలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు నిర్వహించారు. సంస్థ చైర్మన్, ఆర్జీ1 జీఎం డి. లలిత్ కుమార్ ఆదేశాల మేరకు ఉదయం జీడీకే సిఎస్‌పీ, ఏరియా వర్క్‌షాప్‌లో, సాయంత్రం ఆర్‌సీఓఏ క్లబ్‌లో వివిధ విభాగాలతో సమావేశాలు నిర్వహించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 202627లో సాధించాల్సిన ఉత్పత్తి లక్ష్యాలు, గనుల్లో ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్తు ప్రణాళికలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా బొగ్గు ఉత్పత్తి పెంపు, రవాణా లక్ష్యాల సాధన, మార్కెట్ పోటీని ఎదుర్కొనే వ్యూహాలు, ఖర్చు నియంత్రణ, నాణ్యత పరిరక్షణ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

కార్మిక సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రతి విభాగం సమన్వయంతో పనిచేస్తేనే నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో చేరుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు.

సమావేశంలో మడ్డి ఎల్లయ్య, ఆంజనేయులు, రాంమోహన్, జితేందర్ సింగ్, సుదీర్ జక్కుల్‌వార్, శ్రవణ్ కుమార్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# హోంగార్డు ఆకస్మిక మరణం పోలీస్ శాఖకు తీరని లోటు

- **పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**
- **హోం గార్డ్ బి. శ్రీనివాస్‌కు పోలీస్ శాఖ ఘన నివాళి**
- **కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత**

**పెద్దపల్లి బ్యూరో, మే 23 (డిడి9 వార్త):**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న హోం గార్డ్ బి. శ్రీనివాస్ నిన్న సాయంత్రం మృతి చెందిన విషయం తెలుసుకున్న బి. రామ్ రెడ్డి, ఎం. రమేష్తో కలిసి గోదావరిఖని శ్రీనగర్ కాలనీ (వినాయక్ నగర్)లోని ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..., 1996లో హోం గార్డ్‌గా ఎంపికైన బి. శ్రీనివాస్ గత 30 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో నిబద్ధతతో, నిజాయితీతో ప్రజా సేవలో అహర్నిశలు శ్రమించారని తెలిపారు.ఆయన ఆకస్మిక మరణం పోలీస్ శాఖకు, కుటుంబ సభ్యులకు, సహచర సిబ్బందికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన సేవలను చిరస్థాయిగా స్మరించుకుంటామని, కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు.ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యం, ఓర్పు కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని డీసీపీ ఆకాంక్షించారు. పోలీస్ శాఖ తరపున అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.10 వేల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సిఐ కృష్ణ, హోంగార్డు అరవ పెద్దన్న, ఎంటీఓ మల్లేశం తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్ సెక్యూరిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్‌కు వినతిపత్రం**
- **వి.డి.ఏ బకాయిల చెల్లింపు, ఖాళీ పోస్టుల భర్తీకి డిమాండ్**



**పెద్దపల్లి బ్యూరో, మే 23 (డిడి9 వార్త):**

రామగిరి మండలం రత్నాపూర్‌లోని మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో జేఎన్‌టీయూహెచ్ కళాశాలలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తొట్ల తిరుపతి యాదవ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.., తమకు రావలసిన వి.డి.ఏ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కళాశాలలో మ్యాన్‌పవర్ తక్కువగా ఉండటంతో విధుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఖాళీ పోస్టులను పూర్తిగా భర్తీ చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో డ్యూటీకి హాజరుకాలేని సందర్భాల్లో "మ్యూచువల్ డ్యూటీ" అవకాశం కల్పించాలని కోరారు.

మంథని జేఎన్‌టీయూహెచ్ కాలేజీలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్పందించిన తొట్ల తిరుపతి యాదవ్, కార్మికుల న్యాయమైన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆకుల వెంకన్న, ఐఎఫ్టీయూ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జేఎన్‌టీయూహెచ్ సెక్యూరిటీ కార్మికులు పాల్గొన్నారు.



# ఘనంగా వాతాడి దుర్గా రమేష్ 14వ వర్ధంతి సభ

- **-- వాతాడి దుర్గా రమేష్ ఆశయ సాధనకు కృషి చేయాలి- డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర్లు**

**భద్రాచలం, మే 23 డిడి 9 వార్త**

భద్రాచలం డివిజన్‌లో సీపీఐ బలోపేతానికి, గిరిజన గ్రామాల్లో పార్టీ విస్తరణకు కీర్తిశేషులు వాటాడి దుర్గా రమేష్ చేసిన కృషి చిరస్మరణీయమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డివిజన్ కార్యదర్శి కల్లూరు వెంకటేశ్వర్లు కొనియాడారు. శనివారం స్థానిక సీపీఐ డివిజన్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మాజీ నాయకుల ఆధ్వర్యంలో దుర్గా రమేష్ 14వ వర్ధంతి సభను నిర్వహించారు.

ఈ సందర్భంగా రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తల్లో, ప్రజల్లో దుర్గా రమేష్ వేసుకున్న ముద్ర అమోఘమని, వ్యవసాయ కార్మిక సంఘాల్లో ఆయన చేసిన సేవలు ఎనలేనివని గుర్తుచేశారు. ఆయన లేని లోటు పార్టీకి తీరని నష్టమని పేర్కొన్నారు. రమేష్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి యువతపై, కార్యకర్తలపై ఉందని, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు అందరూ కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సీనియర్ నాయకులు వాటాడి దుర్గారావు, భాస్కరరావు, మారెడ్డి శివాజీ, నరసింహమూర్తి, బచ్చు శ్రీనివాస్, ఏఐవైఎఫ్ నాయకులు సాధనపల్లి సతీష్, కుక్కిరేణి అశోక్ కుమార్, నారపొంగు యేసు, పసుపులేటి సాయి, కుమారి, మహమ్మద్ వలి, దాసరి శేఖర్, సీతారామరాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయిలో అడ్మిషన్లు ప్రారంభం

- **పేద, మధ్యతరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.**
- **ఎంపీడీవో,సిహెచ్ వరుణ్ కుమార్.**

**గోవిందరావుపేట, మే 23 (డి డి 9 వార్త)**

లక్నవరం సరస్సుకు వెళ్లే రహదారిలోని తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయిలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు ప్రారంభమైనట్లు ఎంపీడీవో సిహెచ్ వరుణ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ విద్యాసంస్థలో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యతో పాటు ఈఏపీసెట్, నీట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

బాలికల కోసం ప్రత్యేక హాస్టల్ వసతి కల్పించబడిందని, ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఫీజులు చెల్లించలేని పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని అన్నారు. ఈసారి నుంచి ఇంటర్మీడియట్ డే స్కాలర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు.

అదేవిధంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కూడా అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, హాస్టల్ సౌకర్యం అందుబాటులో ఉందని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా గ్రామాల్లోని వాట్సాప్ గ్రూపుల ద్వారా ఈ సమాచారాన్ని విస్తృతంగా పంచి మరింత మంది విద్యార్థులకు చేరవేయాలని ,ఎంపీడీవో వరుణ్ కుమార్ కోరారు. మరింత సమాచారం కోసం ప్రిన్సిపల్, జి.కుమార్ ని 8096350115 నెంబర్లో సంప్రదించవచ్చునని తెలిపారు.



## వడదెబ్బతో రోజువారీ కూలీ మృతి

**డిడి9వార్త / రామగుండం మే 24:**



గోదావరిఖని కుటుంబంలో విషాదం రోజువారీ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న కూరపాటి శ్రీనివాస్ ఆకస్మిక మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. పని ముగించుకుని ఇంటికి వచ్చిన శ్రీనివాస్‌కు ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో తీవ్రమైన వాంతులు, మూర్ఛ రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.

అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే శ్రీనివాస్ మృతి చెందినట్లు తెలిపారు. ఇటీవల కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాలుల ప్రభావంతోనే శ్రీనివాస్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృతుడు కూరపాటి శ్రీనివాస్‌కు భార్యతో పాటు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఇటీవలే కుమార్తె వివాహం జరిపించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న శ్రీనివాస్ మృతితో వారి ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి.

స్థానికులు ప్రభుత్వ అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు.





## మోకు కట్టి తాటికల్లు ఈత చెట్టు గీసి

- **చదువుతో పాటు కులవృత్తి సంప్రదాయాన్ని కాపాడుతున్న యువ గౌడ్**
- **యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : బ్రాహ్మణపల్లి మడ్డి హేమసుందర్ గౌడ్**



**పెద్దపల్లి బ్యూరో, మే 23 (డీడీ9 వార్త):**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మడ్డి హేమసుందర్ గౌడ్ చిన్న వయసులోనే కులవృత్తిని ఆచరిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రస్తుతం రామగుండం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న హేమసుందర్ గౌడ్, చదువుతో పాటు ఈత, తాటి చెట్లు ఎక్కి సంప్రదాయ కులవృత్తిని కొనసాగిస్తున్నాడు. సుమారు 15 ఏళ్ల వయసులోనే తండ్రి మడ్డి మహేష్ గౌడ్ ప్రోత్సాహంతో ఈ వృత్తిపై ఆసక్తి పెంచుకున్నట్లు తెలిపాడు. గత సంవత్సరం నుంచి తన పెద్ద నాన్న మడ్డి భాస్కర్ గౌడ్ సహకారంతో ఈత చెట్టు గీయడం, తాటి చెట్టు ఎక్కడం నేర్చుకున్నానని పేర్కొన్నాడు.తాతలు, ముత్తాతల నుంచి వచ్చిన కులవృత్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోవద్దని, చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించినా తమ మూలాలను గౌరవించాలని యువతకు పిలుపునిచ్చాడు. ప్రతి గౌడ యువకుడు తమ సంప్రదాయ వృత్తిని నేర్చుకొని కుటుంబ గౌరవాన్ని కాపాడాలని సూచించాడు.ప్రస్తుతం యువత మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి కుటుంబానికి చేదోడువాదోడుగా నిలవాలని కోరాడు. తాను చిన్నవాడినైనా సమాజానికి మంచి సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతో కులవృత్తిని కొనసాగిస్తున్నానని హేమసుందర్ గౌడ్ తెలిపారు. కులవృత్తి పట్ల హేమ సుందర్ చూపుతున్న ఆసక్తి అంకితభావంకు గ్రామస్తులు గౌడ సంఘం నాయకులు ప్రశంసలు కురిపిస్తున్నారు

## మల్లంపల్లి మండల కేంద్రంలో శాశ్వత అధికారిక భవనాలు తక్షణమే ఏర్పాటు చేయాలి బీఆర్ఎస్ పార్టీ మల్లంపల్లి మండలం అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్

**డీ డీ 9 వార్త, ములుగు :**

మల్లంపల్లి పరిసర గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మల్లంపల్లి మండలం ప్రకటించడం జరిగింది. మల్లంపల్లి మండల గెజిట్ విడుదలచేసి, ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉండేందుకు మండల కేంద్రానికి సమీపంలో ప్రభుత్వ అధికారిక భవనాల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని స్థానిక ప్రజలు మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సహకారంతో సమకూర్చినప్పటికి, ఎలక్షన్ కోడ్ రావడంతో భవన నిర్మాణం ఆ సమయంలో ఆగిపోవాల్సి వచ్చింది, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ శాశ్వత భవనాలు నిర్మాంచాలనే ప్రతిపాదన చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజులకి జేడి మల్లంపల్లి మండలం గా ప్రకటనచేసిన ప్రస్తుత మంత్రి సీతక్క మండల ఏర్పాటు ప్రక్రియ మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే జరిగినట్టు ప్రజలను నమ్మించాలనుకుంటున్నరు. కానీ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అధికారిక భవనాలు నిర్మించడం మత్రం మర్చిపోయారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచిపోయిన భవనాలు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం పేరుకే మల్లంపల్లి మండలం అయినా ప్రతి పనికి ములుగు వెళ్ళక తప్పడం లేదు, తాత్కాలికంక తహశీల్దార్ మరియు ఎంపీడీవో ఆఫీసులు ఏర్పాటు చేసిన ఇంచార్జ్ లతోనే పరిపాలన సేవలు అందించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి మంత్రి గారు తక్షణమే స్పందించి మల్లంపల్లి మండలంలో శాశ్వత అధికారిక కేంద్రీకృత భవనాలు ఏర్పాటు చేయాలి లేనీ పక్షంలో మండల ప్రజల ఆకాంక్ష మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది, అంతటితో కూడా ప్రభుత్వం దిగిరాకుంటే మంత్రిగారి క్యాంప్ ఆఫీస్ ముట్టరించడం జరుగుతుంది.



అదేవిధంగా రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం వెంటనే తరుగు లేకుండ కొనుగోలు చేయాలి, రైతులు మొక్కజొన్నలు ఐకెపి కేంద్రాలు, రోడ్లమీద పోసుకొని రెండు నెలలు కావస్తున్న ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం,వరి ధాన్యాన్ని మిల్లర్లు తరుగు పేరిట క్వింటాకు పదికిలోలు కట్ చేయడంలో ప్రభుత్వ వాటా కూడా ఉన్నట్టుగా పరిగణించాల్సి వస్తుంది, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఎలాంటి తరుగు లేకుండా ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలి అని పాలెపు శ్రీనివాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి టౌన్ అధ్యక్షులు చీదర సంతోష్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు మొర్రి రాజు, సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హరినాథ్ గారు, యూత్ నాయకులు చోటు ,సురేష్ లుపాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైర్ చోరీల ముఠా అరెస్ట్

- **అంతర్‌జిల్లా దొంగల గ్యాంగ్‌ను పట్టుకున్న రామగిరి పోలీసులు**
- **రూ.80 వేల కాపర్ వైర్, ఏసీ ఔటర్, బైక్‌లు స్వాధీనం**
- **చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందికి డీసీపీ అభినందనలు**




**పెద్దపల్లి బ్యూరో, మే 23 (డీడీ9 వార్త):**

పంట పొలాల వద్ద, రోడ్ల వెంబడి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ వైర్ చోరీలకు పాల్పడుతున్న అంతర్‌జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు డీసీపీ బి.రామ్‌రెడ్డి తెలిపారు. శనివారం రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్, మంథని సీఐ బొల్లపల్లి రాజు, రామగిరి ఎస్సైలు తాడవేని శ్రీనివాస్, దివ్యతో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు కల్వచర్ల మారుతీనగర్ హనుమాన్ ఆలయం వద్ద దొంగిలించిన వస్తువులను తరలిస్తుండగా సుల్తానాబాద్ మండలం దేవునిపల్లికి చెందిన శీర్ల లచ్చయ్య, మోటం దేవేందర్, మోటం జంపయ్య, మోటం అజయ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.వీరు దగ్గరి బంధువులని, ప్రస్తుతం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నారని చెప్పారు. ముఠాగా ఏర్పడి రామగిరి మండలం పన్నూరులోని జేఎన్‌టీయూ కళాశాల సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్, మంథనిలోని అయ్యగారు చెరువు కట్ట, కూచిరాజ్‌పల్లి, అక్కేపల్లి ప్రాంతాలు, సుల్తానాబాద్ మండలం భూపతిపూర్, అంతర్గాం మండలం కుందనపల్లి పంప్‌హౌస్ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్లతో పాటు కల్వచర్ల కృష్ణవేణి పాఠశాలలోని ఏసీ ఔటర్ చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు.దొంగిలించిన రాగి వైర్, ఏసీ ఔటర్‌ను మోటార్ బైక్‌లపై తరలిస్తుండగా కల్వచర్ల హనుమాన్ ఆలయం వద్ద పట్టుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుల వద్ద నుంచి రూ.80 వేల విలువైన కాపర్ వైర్, రూ.20 వేల విలువైన ఏసీ ఔటర్, రెండు మోటార్ బైక్‌లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బంది అభిషేక్, రమేష్, రాజ్‌కుమార్లను డీసీపీ, ఏసీపీలు అభినందించారు.

